




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

జిల్లాల అనుబంధం



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

అక్షర విజేత

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

కావలెను

విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.

సంప్రదించుటకు : 7702866885, 9059324231



•సంపుటి : 4 •సంచిక : 227 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ శనివారం 14 సెప్టెంబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-


## రేవంత్ చూపు 'అధినేత 'వైపు..

# 'కుట్ర' నిజమైతే కష్టమే !



**అక్షరవిజేత హైదరాబాద్ :** తెలంగాణలో చోటు చేసుకున్న పరిణామాలు.. మరో సారి తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీశాయి. రాజకీయంగా వివాదాలు లేని రాష్ట్రం లేదు. కానీ, ప్రజల సెంటిమెంట్లను మరోసారి రెచ్చగొట్టే క్రతువు ఇప్పుడు రాజకీయ దుమారానికి దారి తీస్తోంది. బీఆర్ ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన నాన్ లోకల్-లోకల్ వ్యాఖ్యలు.. క్షేత్రస్థాయిలో ప్రభావం చూపి తే.. అవి మరో ఉద్యమానికి దారి తీసే అవకాశం లేకపోలేదని.. ప్రభుత్వం భావిస్తోంది. అందుకే.. ముందుగానే అలెర్ట్ అయింది. %ూశ్రీంశీ =ఝుం% - రేవంత్.. వైఎస్సార్ పాలనను కాపీ కొట్టు.. చంద్రబాబుని కాదు.. ఒకవైపు ఎమ్మెల్యేల ఫిరాయింపులపై న్యాయ పోరాటం చేస్తున్న బీఆర్ ఎస్.. ఇలాంటి సమయంలో వ్యవహరిస్తున్న తీరు ఆక్షేపణీయంగా మారింది. దీని వెనుక ఏదో దురుద్దేశం ఉందని కూడా చర్చ సాగుతోంది. రేవంత్‌రెడ్డి సర్కారు కూలిపోతుందని.. మూణ్ణాళ్ల ముచ్చటేనని బీఆర్ ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ గతంలోనే కాదు.. ఆయన మీడియా ముందుకు ఎప్పుడు వచ్చినా వినిపిస్తున్న మాట. అయితే.. ఈ వ్యాఖ్యలను అందరూ లైట్ తీసుకున్నారు. మరోవైపు.. కేసీఆర్ ఏమైనా చేయొచ్చన్న భావన ఉందేమో.. రేవంత్ ఫిరాయింపులను ప్రోత్సహించారన్నవాదన వినిపించింది. ఈ ఫిరాయింపులపైనే బీఆర్ ఎస్ న్యాయ పోరాటం చేస్తోంది. అయితే.. ఈ విషయం ఇప్పట్లో తేలేలా కనిపించడం లేదు. ఈ క్రమంలో పాడి కౌశిక్‌రెడ్డి స్థానికేతరులకు అసెంబ్లీలో చోటు లేదు అని వ్యాఖ్యానించడం.. కలకలం రేపింది. ఆ వెంటనే సీఎం రేవంత్ కూడా రియాక్ట్ అయ్యారు. స్థానికేతరుల ఓట్లు కావాలికానీ.. సీట్లు ఇవ్వకూడదా? అని ఆయన నిలదీశారు. ఇంతలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి బీఆర్ ఎస్ నేతలు పిలుపునిచ్చారు. దీనిని సమర్థంగా ఎదుర్కొనేందుకు రేవంత్‌రెడ్డి సర్కారు అడుగులు వేసింది. అయితే.. ఇప్పుడు అసలు స్టోరీపై సీఎం దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని వ్యూహాత్మకంగా మాజీ సీఎం రంగంలోకిదింపారని ఆయన భావిస్తున్నారు. కేసీఆర్ చెప్పకుండా.. ఇలాంటి వ్యాఖ్యలు చేసే ధైర్యం.. సాహసం పాడికి లేవని.. ఈ మొత్తం వ్యవహారం వెనుక.. అధినేతే ఉన్నారని ఆయన భావిస్తున్నట్టు తెలుస్తోంది. తన ప్రభుత్వాన్ని కూల్చేందుకు.. రాష్ట్రంలో మరోసారి నాన్ లోకల్-లోకల్ ఉద్యమం తీసుకు వస్తున్నారా? అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కుట్ర నిజమైతే.. కేసీఆర్‌ను సైతం అరెస్టు చేసేఅవకాశం ఉందని పార్టీ వర్గాల మధ్య చర్చగా మారింది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## హైడ్రా చట్టబద్దతను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్




**అక్షరవిజేత హైదరాబాద్ :** చెరువులు, జలాశయాలను కబ్జాల నుంచి కాపాడేందుకు ఏర్పాటు చేసిన హైడ్రా(హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ)పై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేస్తూ తీసుకొచ్చిన జీవో 99 చట్టబద్దతను సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలైంది. జీహెచ్ఎంసీ యాక్ట్ కాదని హైడ్రాకు ఎలా అధికారాలు ఇస్తారని అడిగారు. హైడ్రా చట్టబద్దతను రద్దు చేయాలని పిటిషనర్ కోరారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ కే లక్ష్మణ్ శుక్రవారం విచారణ చేపట్టారు.

ఈ క్రమంలో హైడ్రా తీరుపై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేయడంపై ఆగ్రహం వెలిబుచ్చారు. వివరణ తీసుకోకుండా నిర్మాణాలు ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. జీవో 99పై వివరణ ఇవ్వాలంటూ ప్రభుత్వానికి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అమీన్‌పూర్‌లో ఈ నెల 3న షెడ్లు కూల్చివేశారని పిటిషనర్ కోర్టుకు తెలిపారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఉన్నప్పటికీ కూల్చేశారని పేర్కొన్నారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చేసినట్లు కోర్టుకు పిటిషనర్ తెలిపారు. కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను రెండు వారాలకు కోర్టు వాయిదా వేసింది.

## ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు అందజేస్తాం

-మంత్రి రాజనరసింహ



**అక్షరవిజేత సంగారెడ్డి :** విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. సమాజ నిర్మాణం బాధ్యత ఉపాధ్యాయుల పైనే ఉందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఆందోలు నియోజక వర్గ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అందోలు నియోజక వర్గం ఎడ్యుకేషనల్ హబ్ అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. త్వరలో డీఎస్సీ ద్వారా 6,000 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామన్నారు. అలాగే ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులను(%ఎఝశ్రీస్త్ర ఝతీఎం%) అందజేస్తామని చెప్పారు. ఉద్యోగుల డీఏలు విడుదల చేయాలనే ఆలోచన సీఎం రేవంత్ రెడ్డికి ఉందన్నారు.

## మేడిగడ్డ బరాజ్‌లో కొనసాగుతున్న ప్రవాహ పరీక్షలు




**అక్షరవిజేత :జయశంకర్ భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామంలోని మేడిగడ్డ (లక్ష్మి) బరాజ్‌లో నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) సూచనల మేరకు వరద ప్రవాహపు అంచనా పరీక్షలు కొనసాగు తున్నాయి. శుక్రవారం పుణెకు చెందిన శాస్త్రవేత్తలు డాక్టర్ సంపత్, నాగరాజు ఆధ్వర్యంలో అకౌస్టిక్ డాప్లర్ కరెంట్ ప్రొఫెల్లర్ (ఏడీసీపీ) పరికరాన్ని పవర్ బోటుకు అమర్చి బరాజ్‌లోని అప్, డౌన్ స్ట్రీమ్‌ల్లో ప్రవాహాన్ని పరీక్షించారు.

కాగా, బరాజ్‌కు 6,50,570 క్యూసెక్కుల వరద వస్తుండగా, మొత్తం 85 గేట్లు ఎత్తి దిగువకు వదులుతున్నారు. అలాగే అన్నారం బరాజ్‌కు 6,000 క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా, మొత్తం 66 గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. కాగా, కాళేశ్వరం పుష్కరఘాట్ వద్ద గోదావరి 6.50 లక్షల క్యూసెక్కులుగా పారుతూ లక్ష్మి బరాజ్ వైపు పరుగులు తీస్తున్నది. అలాగే ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం వద్ద ఉన్న సమ్మక్క బరాజ్ వద్ద గోదావరి ప్రవాహం నిలకడగా ఉంది. శుక్రవారం 6,24,800 క్యూసెక్కుల వరద రాగా, మొత్తం 59 గేట్లు ఎత్తి అంతేమొత్తంలో నీటిని దిగువకు పంపిస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ జోలికి వస్తే తడాఖా చూపిస్తాం



**అక్షర విజేత సిద్దిపేట** నీకు పాడే కట్టే రోజులు తొందర్లోనే ఉన్నది.మహిళలను కించపరిచేలా మరోసారి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు.

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను మీరు చీరే గాజులు ఇచ్చి చేర్పించుకున్నారా.సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్. తెలంగాణ రాష్ట్రంలో ప్రాంతీయ విభేదాలు సృష్టించి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్న కౌశిక్ రెడ్డి జాగ్రత్తగా ఉండాలని మరోసారి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే తగిన మూల్యం చెల్లించుగాక తప్పదని ఖబర్దార్ అంటూ సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ హెచ్చరించారు. సిద్ధిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో శుక్రవారం సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మాట్లాడుతూ పట్టుమని శాసన సభ్యుడిగా ఎన్నిక అయ్యి హుందాగా వ్యవహారించాల్సింది పోయి ఏడాది కాకుండానే రాష్ట్రంలో రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్న కౌశిక్ రెడ్డి అవగాహన లేమితో మాట్లాడుతున్నాడని అన్నారు.

10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన ఎమ్మెల్యేలను టిఆర్ఎస్ లో చేర్పించుకున్నప్పుడు చీరలు గాజులు ఇచ్చి చేర్పించుకున్నారా అని అన్నారు. మహిళలను కించపరిచేలా కౌశిక్ రెడ్డి ప్రవర్తించాడని రాష్ట్ర మహిళలు ఆయనను తగిన బుద్ధి చెప్తారని అన్నారు. రాష్ట్ర ప్రజలు వీరు చేసిన అరాచకాల వల్లనే ప్రతిపక్షంలో కూర్చోబెట్టిన ఇంకా సిగ్గు రావడంలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమలు చేస్తున్న పథకాలను వచ్చి ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాలను అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని మీలాగా డబ్బులు ఆశ చేర్పించుకోవడంలేదని అన్నారు.

కాంగ్రెస్ పార్టీలో ఉన్న కౌశిక్ రెడ్డి పదవి వ్యామోహంతో కాంగ్రెస్ పార్టీ రహస్యాలన్నీ కేసీఆర్ కు చెప్పాడని అందుకే కెసిఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో జీర్ణించుకోలేక కౌశిక్ రెడ్డి పిచ్చికుక్కలాగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ జోలికొస్తే ఊరుకోభోమని సీఎం రేవంత్ రెడ్డి మంత్రాలను ఎమ్మెల్యేలను ఏమైనా అంటే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. సీనియర్ ఎమ్మెల్యేగా ఉన్న హరీష్ రావు పిచ్చికుక్కలాగా వ్యవహరిస్తున్న కౌశిక్ రెడ్డిని మందలించాల్సింది పోయి ఆయనతోపాటు లా అండ్ ఆర్డర్ దెబ్బతినేలా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు.

ఇలాగే వ్యవహరిస్తే కౌశిక్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు పాడెగడతారని అన్నారు. హద్దు మీరి ప్రవర్తిస్తున్న బీఆరెస్ నాయకులను పోలీసులు అదుపులో పెట్టాలని రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల అధ్యక్షులు శంకర్ పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదారి మధు యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్. ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్. బత్తుల పరశురాములు. నక్క రాకేష్ అహ్మద్. తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులు కాంగ్రెస్ చేతగాని ప్రభుత్వాకి నిదర్శనం



**అక్షర విజేత నంగునూరు** నంగునూర్ మండల నాయకులను శుక్రవారం ఉదయం 5 గంటలకు అక్రమంగా ముందస్తు అరెస్టు చేసి రాజగోపాల్ పేట పోలీసు స్టేషన్లో నిర్బదించడం,ఈ కాంగ్రెస్ ప్రభుత్వ చేతాకని తనంగా భావిస్తున్నాం పాడి కౌశిక్ రెడ్డి ఆర్కేపూడి గాంధీ జరిగిన ఘర్షణ లో భాగంగా హరీష రావు పిలుపుతో నేడు కౌశిక్ రెడ్డికి మద్దతుగా వెళ్తారనే సమాచారంతో బి ఆర్ ఎస్ నాయకులను ఉదయాన్నే ముందస్తు అరెస్టు లు చేసి రాజుగోపాల్ పేట పోలిస్ స్టేషన్ కి తరలించారు

# వినాయకుని కటాక్షంతో కష్టాలన్నీ తొలగిపోవాలి

**-వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కదం రాజా**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** వినాయకుని కటాక్షంతో ప్రజలందరి కష్టాలు తొలగిపోవాలని శివరాం నగర్ కాలనీకి చెందిన కదం రాజా అన్నారు. వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని 32వ వార్డు అయిన శివరాం నగర్ కాలనీలో ఉన్న వినాయకునికి కదం రాజా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కదం రాజా మాట్లాడుతూ విఙ్ఞేశ్వరుని కటాక్షంతో కష్టాలన్నీ తొలగిపోవాలని అన్నారు. వినాయకునికి ప్రత్యేక శ్రద్ధతో పూజలు చేయడంతో మనసుకు ప్రశాంతత ఏర్పడుతుందని అన్నారు. ప్రతిరోజు వినాయకునికి పూజలు చేయడంతో ప్రజల కష్టాలు తొలగిపోతాయని అన్నారు. ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలతో పాటు అష్టైశ్వర్యాలు చేకూరే విధంగా చూడాలని విఘ్నేశ్వరునికి వేడుకున్నామని కదం రాజా అన్నారు. ఈ పూజ కార్యక్రమంలో శివరాం నగర్ కాలనీకి చెందిన భక్తులు, కదం మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ యువత కోసం వివిధ నైపుణ్య అభివృద్ధి కోర్సులలో శిక్షణ

**-జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి హనుమంతరావు**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా చదువుకున్న నిరుద్యోగ మైనారిటీ యువత కోసం నైపుణ్య అభివృద్ధి కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఐటి, విద్య ఆరోగ్యం, అకౌంటింగ్, హౌసింగ్ , పశువుల పెంపకం , డైరీ, వెటర్నరీ మొదలైన కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఫ్యాషన్ డిజైనింగ్ (టైలరింగ్), అడ్వాన్స్ బ్యూటిఫికేషన్, హార్టికల్చర్, టూరిజం, హాస్పిటాలిటీ, ఎయిర్ హొస్టెస్ క్యాబిన్ క్రూ, మొదలైనవి. లైట్, హెవీ మోటార్ డ్రైవింగ్ , ఎలక్ట్రీషియన్, ఫైర్ , సేఫ్టీ, స్వయం ఉపాధి, స్మార్ట్‌ఫోన్ , హ్యాండ్‌సెట్ రిపేరింగ్, (సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్) అడ్వాన్స్‌డ్ మెకనైజ్డ్ ఫర్నీచర్, మ్యానుఫ్యాక్చరింగ్, (ప్యాకేజింగ్ ఇండస్ట్రీ) మొదలైన వాటిలో శిక్షణ ఇచ్చేందుకు నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ ఎస్ డి సి), టాస్క్, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ , స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ లేదా డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రైనింగ్ సంస్థలకు ఆయన సూచించారు. శిక్షణా సంస్థలు పైన పేర్కొన్న పత్రాలు, ప్రాజెక్ట్ రిపోర్టుతో పాటు హార్డ్ కాపీలు వైస్ ఛాన్సలర్ మేనేజింగ్ డైరెక్టర్, మైనార్టీ. ఫైనాన్స్ కార్పొరేషన్ లో అక్టోబర్ 4 లోపు హైదరాబాద్ ఆఫీస్ 5వ అంతస్తులోని హజ్ హౌస్ నాంపల్లిలో దరఖాస్తులను సమర్పించాల్సిందిగా ఆయన తెలిపారు.

# మాజీ మంత్రి ,ఎమ్మెల్యే హరీశ్ రావు గృహ నిర్బంధాన్ని బి ఆర్ ఎస్ పక్షాన ఖండిస్తున్నాం

**బి ఆర్ ఎస్. రాష్ట్ర ఉపాధ్యక్షులు కంకటి నవీన్ గౌడ్.**



**అక్షర విజేత సిద్దిపేట** బి ఆర్ ఎస్ .నాయకుల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు.బి ఆర్ ఎస్ వి. రాష్ట్ర ఉపాధ్యక్షులు నవీన్ గౌడ్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నివాసం పై జరిగిన దాడిని.బి ఆర్ ఎస్. విద్యార్థివిభాగం పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పోలీసులు కొమ్ముకాస్తూ, బిఆర్ఎస్. నాయకులను గృహ నిర్బంధాలు, అక్రమ అరెస్టులు చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలోని ఐదు పోలీస్ స్టేషన్లో బిఆర్ఎస్ నాయకులందరిని అక్రమంగా అరెస్ట్ చేసి ఉదయం ఐదు గంటల నుంచి నిర్బంధించడం సరికాదన్నారు. తాము శాంతియుతంగానే ఉన్నామని రెచ్చగొట్టేటు వంటి విధంగా పోలీసుల చర్యలు ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా అరెస్ట్ చేసిన నాయకులందరిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా బి ఆర్ ఎస్.పార్టీ ఎమ్మెల్యే లు,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తల పై పెట్టె ఆలోచనలో కొంతనైన ప్రభుత్వ హామీలపై పెట్టాలని అన్నారు. కార్యక్రమంలో. బి ఆర్ ఎస్ చిన్నకోడూరు మండల అధ్యక్షుడు గుజ్జా రాజు, బి ఆర్ ఎస్.నియోజకవర్గ ఉపాధ్యకడు పెరక మధు, బి ఆర్ ఎస్ అధ్యక్షుడు కామ శ్రీను, సోషల్ మీడియా కన్వీనర్ కమల్ యాదవ్, తదితరులు పాలుగోన్నారు.

# శ్రీనివాస్ నగర్ లో గణేష్ నవరాత్రుల సందర్భంగా సామూహిక కుంకుమార్చనలు



**అక్షర విజేత రామకృష్ణాపూర్** రామకృష్ణాపూర్ పట్టణంలోని స్థానిక శ్రీనివాస్ నగర్ గణేష్ మండలి వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కుంకుమార్చన పూజ మహోత్సవం నిర్వహించారు, పూజా కార్యక్రమంలో స్థానిక మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథుడికి పూజలు చేశారు. అనంతరం గణనాథుడికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.గత 35 సంవత్సరాలుగా శ్రీనివాస్ నగర్ గణేష్ మండలి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు కాలనీవాసుల సహకారంతో నిర్వహిస్తున్నామని, గతంలో పట్టణంలో ఉత్సవ కమిటీ నిర్వహించిన ఉత్తమ గణేష్ మండలి బహుమతులు సైతం అందుకున్నామని తెలిపారు. ఈనెల 15వ తేదీ ఆదివారం గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని పట్టణంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణించడం పార్టీకి తీరని లోటు

**-ఐక్య ఉద్యమాల సారథి కామ్రేడ్ సీతారాం ఏచూరి**

**-సిపిఎం అగ్ర నాయకునికి నర్సాపూర్ డివిజన్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి: నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి నాగరాజు**



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణించడం కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటుని నర్సాపూర్ సిపిఎం డివిజన్ కార్యదర్శి నాగరాజు అన్నారు. ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళి నివాళులు అర్పించారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ సీపీఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అనారోగ్యంతో గురువారం మరణించారని,ఈ సందర్భంగా నర్సాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తున్నామని ఆయన అన్నారు.దేశ స్థాయిలో రాజకీయాలపై సరైన విశ్లేషణలతో పార్టీ ఎదుగుదాలకోసం నిరంతరం కృషి చేసిన ఏచూరి లేకపోవడం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వాలు తీసుకొస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు అనేక సందర్భాలలో రాజీ లేని పోరాటాలు ముందుకుతీసుకెళ్లిన గొప్ప నాయకుడు అని అయన అన్నారు. తెలుగు రాష్ట్రంలో పుట్టి, ఢిల్లీ నుండి దేశ రాజకీయాలనే ప్రభావితం చేసేలా ఏదగడం అంటే అయన కృషి, పట్టుదాల, త్యాగం అంతులేనిదని పోరాటాల సమయంలో అనేక అటుపోట్లు వచ్చిన దేనికి లొంగకుండా పార్టీ ఎదుగుదాలకు అహర్నిశలు పోరాడిన వ్యక్తి లేకపోవడం అంటే పార్టీ నమ్మలేకపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భూషణం, నర్సింలు, శేఖర్ చంద్రయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ని అప్రతిష్ట పాలు చేస్తే చూస్తూ ఊరుకోం అడ్డుకుంటాం

**-బిఆర్ఎస్ పార్టీకి రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత లేదు**

**-ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం సీఎం రేవంత్ రెడ్డి ఘనత మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్**



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** బిఆర్ఎస్ నాయకులు తమ ఉనికిని కాపాడు కోవడానికి రైతుల మనోధైర్యాన్ని దెబ్బతీయడం చాలా దురదృష్టకరమని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ అన్నారు. బిఆర్ఎస్ నాయకులకు రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. హరీష్ రావు మాట్లాడుతూ సర్పంచుల బిల్లులు దారి మళ్ళించారని అనడం విడ్డురంగా ఉందని ఎద్దేవా చేశారన్నారు. గత పది సంవత్సరాల నుండి రాష్ట్ర మంత్రిగా ఉండి ఏం చేశారని ప్రశ్నించారు. గ్రామపంచాయతీ వ్యవస్థను నాశనం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని విమర్శించారు. 100 పడకలు ఉన్న నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి 75 పడకలకు చేసిన చరిత్ర హరీష్ రావుదేనని హేళన చేశారు. బిఆర్ఎస్ పార్టీ కి నిధులు 15 వందల కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు.

కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రజలంతా సంతోషముగా ఉన్నారన్నారు. వంద శాతం రైతు రుణమాఫీ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. హరీష్ రావు కాంగ్రెస్ పార్టీ గురించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడె నైతిక హక్కు లేదన్నారు. అలా మాట్లాడితే అడ్డుకుంటామని హెచ్చరించారు. ప్రచార మాధ్యమాలు ఈ సమాజానికి ఎంతో అవసరం అని ప్రజాస్వామ్య వ్యవస్థకు జర్నలిజం అనేది ఆయుధంలా భావించేది కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు.

బిఆర్ఎస్ నాయకులు ప్రజల్లో గందరగోళం సృష్టించి కాంగ్రెస్ పార్టీని బదులాం చేస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, వెల్దుర్తి మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లలిత నర్సింగ్, నర్సాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, మండల అధ్యక్షుడు మల్లేష్, వెల్దుర్తి మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, కొల్చారం మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్, నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, మండల ఓబీసీసెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్మత్, శివంపేట్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, మహేష్, నాగేష్, మణిదీప్, విజయ్ కుమార్ యాదవ్, మోహన్ దాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండించిన నంగునూర్ మండల భారస నాయకులు

**- సీఎం రేవంత్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి**



**అక్షర విజేత నంగునూరు :-** భారస పార్టీ హుజురాబాద్ శాశనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఇంటిమీద దాడి చేసిన వారిపై పోలీస్ కమిషనర్ వద్ద పిర్యాదు చెయ్యడానికివెళ్లిన మాజీమంత్రివర్యులు హరీష్ రావు ని,భారస పార్టీ శాశనసభ్యులు,శాసనమండలిసభ్యులనుఅక్రమంగా అరెస్ట్ చేసి వారిని రాత్రి వరకు పోలీస్ వాహనాల్లో దాదాపు 100 కిలోమీటర్లు తీసుకువెళ్లి కేశంపేట పోలీస్ స్టేషన్ లో నిర్బందించడం ముఖ్యమంత్రి చేతకాని తనానికి నిదర్శనంగాకనపడుతుందని.ప్రజాపాలన చేతకాక ఇచ్చిన హామీలు నెరవేర్చకుండ ప్రజల దృష్టి మరలించే విదంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి దిగజారుడు పనులు చేస్తుందని నంగునూర్ మండల నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు ఈ సమావేశంలో బి ఆర్ఎస్ మండల నాయకులు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి ఎడ్ల సోమిరెడ్డి, వేముల వెంకటరెడ్డి దువ్వల మల్లయ్య,రాగుల సారయ్య, లింగం గౌడ్ కోల రమేష్ గౌడ్ ఎల్లంకి మైపాల్ రెడ్డి, కిష్టారెడ్డి మహేందర్ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఏమమ్మ వసతి గృహం సదుపాయాలు బాగున్నాయా





**అక్షర విజేత సిద్దిపేట** కమిషనర్ అశ్రిత్ కుమార్ పట్టణంలోని మణికంఠ నగర్ లోని వీధి నంబర్ 3 లో గల పట్టణ నిరాశ్రయుల వసతి గృహం నిర్వహణ పరిశీలించారు.

పట్టణంలో నిరాశ్రయులుగా ఉన్నటువంటి వారికి పట్టణ నిరాశ్రయుల వసతి గృహలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వాటి నిర్వహణ సరిగా ఉండాలని కమిషనర్ ఆదేశించారు. వారితో కమిషనర్ మాట్లాడుతూ ఏమమ్మ అన్ని వసతులు బాగున్నాయా సమయానికి భోజనం చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. సిద్దిపేట పట్టణానికి ఎంతో మంది ఇతర గ్రామాల నుండి వస్తు ఉంటారని ఏదైనా అనివార్య కారణాల వలన ఉదయం వెళ్లాల్సిన పరిస్థితి ఉన్నటువంటి వారు పట్టణ నిరాశ్రయుల వసతి గృహం సద్వినియోగం చేసుకొని ఉదయాన్నే తిరిగి వెళ్ళవచ్చని మరియు పట్టణంలో రోడ్ల వైపున వీధులలో ఉండే నిరాశ్రయులైన వారిని గుర్తించి వారికి తినడానికి ఆహారం ఉండటానికి గదులు ఇలా అన్ని వసతులు ఉంటాయని అవగాహన కల్పించి పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో ఉండేలా చూడాలన్నారు.

అనంతరం నర్సాపూర్ మురికి నీటి శుద్దీకరణ కేంద్రం నిర్వహణ పరిశీలించారు. సిద్దిపేట పట్టణంలో గృహాల నుండి వెలువడే మురుగు నీటిని శుద్ధి చేసే ప్రక్రియను పరిశీలించారు. మొదటగా మురుగు నీరు వెళ్ళే రిసీవర్ ఛాంబర్ ని మురుగు నీటిలో ఉండే చెత్తను తొలగించే పంప్ హౌజ్ , మట్టిని అడుగు భాగానికి తీసుకెళ్ళి కేవలం మురుగు నీటిని విడుదల చేసే గ్రిట్స్ ఛాంబర్ మరియు చివరగా మురుగు నీటిని శుద్ధి చేసే సీక్వెన్సింగ్ బ్యాచ్ రియాక్టర్ లో నీటి శుద్దీకరణ విధానం పరిశీలించారు. నీరు ఎంత శుద్ది జరిగిందో పరిశీలించే ల్యాబ్ గదిని మరియు ప్రోగ్రామింగ్ లాజిక్ సెంటర్ ని పరిశీలించారు

అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గల పట్టణ నిరాశ్రయుల వసతి గృహం నిర్వహణ మరియు ఎర్ర చెరువులో ఉన్నటువంటి గుర్రపు డెక్క తొలగింపు పనులను మరియు గణేష్ నవరాత్రుల కార్యక్రమంలో నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు. ఎర్ర చెరువు కట్ట పైన పిచ్చి మొక్కలు,చీదు వెంటనే తొలగించాలని ఆదేశించారు. కమిషనర్ పృథ్వీ ఏ ఈ ఉన్నారు.

# సమస్యలు ఎన్ని ఎదురైనా ప్రజల మధ్యన ఉంటాం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతాం

**-నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** నర్సాపూర్ మండలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సున్నిత లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో సీఎం రేవంత్ రెడ్డిని మొదటిసారిగా కలిసినప్పుడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల కోసం మాత్రమే కలిసామని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గానికి ఏ నియోజకవర్గంకు ఇవ్వని చెక్కులు ఇవ్వడం జరుగుతుందని ఆమె అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గానికి 613 చెక్కులు కోటి 60 లక్షల రూపాయలు మన నియోజకవర్గానికి ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో ఆరోగ్యశ్రీ పథకం ఉండేదని దానికి ఐదు లక్షల వరకు అందజేసేవారని, మాజీ సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాత సీఎంఆర్ఎఫ్ స్కీం తీసుకురావడం జరిగిందని, దీని కింద మరిన్ని రోగాలను ఈ స్కీమ్లో చేర్చారని చాలామందికి దీని ద్వారా లబ్ధి చేకూరే విధంగా మాజీ సీఎం కేసీఆర్ ప్రయత్నం చేశారని ఆమె తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ స్కీం కింద పది లక్షల వరకు కార్పొరేట్ హాస్పిటల్ లో కూడా వైద్యం చేయించుకోవచ్చని ఎమ్మెల్యే సున్నిత లక్ష్మారెడ్డి తెలిపారు. గత ప్రభుత్వ హయామంలో రైతులకు రైతు రుణమాఫీ, రైతుబంధు, రైతులకు బోనస్ ఇచ్చారని, ప్రస్తుత ప్రభుత్వం రైతులను ఎలక్షన్ సమయం లో వాడుకొని నేడు కొంతమంది రైతులకు మాత్రమే రైతు రుణమాఫీ చేశారని, పేరుకు మాత్రమే రైతే రాజు అంటూ రైతులను నిండా ముంచారని ఆమె అన్నారు. ఇకపోతే రాష్ట్రంలో ప్రతిపక్ష ఎమ్మెల్యే పైన ప్రత్యక్ష దాడులు చేయిస్తున్నారని, నిన్నటి రోజున పాడి కౌశిక్ రెడ్డి ఇంటి వద్దకు వెళ్లి గుడ్లతో దాడి చేశారని ఇలాంటి సంస్కృతి మంచిది కాదని రాజకీయంగా దిగజారుడు రాజకీయాలు చేయవద్దని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. రాష్ట్రంలో రావణ కాష్టం జరుగుతుందని ఎమ్మెల్యేలకే భద్రత లేకుండా పోతుందని ఆమె తెలిపారు. రాష్ట్రంలో, నియోజకవర్గంలో అధికార పార్టీ నుండి సమస్యలు ఎదురవుతూ ఉన్నాయని, ఇలాంటి సమస్యలకు భయపడకుండా ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర పోషించి ప్రజా సమస్యల పైన పోరాడుతామని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు మండల పార్టీ అధ్యక్షుడు భోగశేఖర్, వైస్ ఎంపీపీ నరసింగరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ నయముద్దీన్,శివకుమార్, జగదీష్, సేనాధిపతి పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైద్యుల నిర్లక్ష్యం..
# ఏడేళ్ల పాప మృతి




**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన జన్నే ఉమారాణి-రాజు దంపతుల కుమార్తె జన్నే సాయి శ్రీ అనే ఏడేళ్ల పాపకు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో..తల్లిదండ్రులు హన్మకొండలోని డాల్ఫిన్ పిల్లల ఆస్పత్రికి తీసుకెళ్లారు. కాగా ఆసుపత్రిలోని వైద్యుల నిర్లక్ష్యం కారణంగా గురువారం పాప మృతి చెందింది. దీంతో బంధువులంతా డాల్ఫిన్ ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. కాగా స్థానిక పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాప మృతికి కారణమైన వైద్యులను కఠినంగా శిక్షించాలని తల్లిదండ్రులు హన్మకొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అలాగే ఆస్పత్రి లైసెన్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాప మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రులు, బంధువులు బోరున విలపించారు.

## వినాయకుని నిమజ్జనం, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** జిల్లా పోలీస్ కార్యాలయం లోని ఏ ఆర్ క్వాటర్స్ లో ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జనం సందర్భంగా పోలీస్ సిబ్బంది, డీపీవో స్టాఫ్ అధికారులతో కలసి అన్నదాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ యు రవీందర్ రెడ్డి, ఏ ఓ జోతిర్మనీ, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి , ఆర్ ఐలు, ఆర్ ఎస్ ఐలు, జిల్లా పోలీస్ ప్రసిడెంట్ ఆశోక్, డీపీవో, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# శాంతియుత వాతావరణం లో వినాయక నిమజ్జనం జరపాలి

**– వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్**



**అక్షర విజేత వేములవాడ** వేములవాడ రూరల్ మండలం లో వినాయక నిమజ్జనాన్ని శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. గురువారం వేములవాడ పట్టణం లోని SRR ఫంక్షన్ హాల్లో వేములవాడ రూరల్ మండలం కి చెందిన వినాయక మండపాల నిర్వాహకులతో రూరల్ ఎస్ ఐ మారుతీ ఆధ్వర్యంలో ఈ సమా వేశం నిర్వహించగా, వేముల వాడ రూరల్ తహసీల్దార్. సుజాత,ఎం పి డి ఓ. శ్రీనివాస్, ఫైర్ ఆఫీసర్ అనిల్ కుమార్ ముఖ్య అతిథి గా పాల్గొన్నారు,ఈ సందర్భంగా సమావేశం ని ఉద్దేశించి వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో ఉన్న 16 గ్రామాల్లో మొత్తం 96 వినాయకులని ఆన్లైన్లో నమోదు చేసుకోవడం జరిగినదని, అట్టి అన్ని వినాయకులను జియో ట్యాగింగ్ చేసి ప్రతిరోజు బ్లూ కోల్ట్స్ మరియు పెట్రో కార్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని వినాయక మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా ఉండడానికి అగ్నిమాపక నిరోధ వస్తువులు పెట్టాలని వినాయకుల సంరక్షణ కొరకు ప్రతి ఒక్కరు సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఈ నెల 15 16 తేదీలలో ఎక్కువ మొత్తంలో వినాయకుల నిమజ్జనం ఉన్నదని ఈ రోజులలో నిమజ్జనం చేసేవారు వినాయకుడిని వాహనంలో ఎక్కించేటప్పుడు, చెరువులో నిమజ్జనం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని లేనిచో ప్రమాదాలు జరగడానికి అవకాశాలున్నాయని ఆయన పేర్కొన్నారు వినాయక నిమజ్జన సమయంలో మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు చెరువు వద్ద జాగ్రత్తలు వహించి దూరంగా ఉండాలని, పెద్ద పెద్ద వినాయకులు ఉన్నవారు ముందు రోజే రూట్ ను చూసుకొని ఆ రూట్ ప్రకారమే వెళ్లాలని, వినాయక శోభాయాత్రకు ఎలాంటి ఆటంకం కలిగినా వెంటనే డయల్ 100 కు ఫోన్ చేయాలని ఆయన తెలిపారు. వినాయక మండపాల వద్ద మద్యం సేవించి ఆగడాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ సి ఐ తెలిపారు.

# అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి

**– భూపాలపల్లి కలెక్టరేట్ లో జీపీ స్పెషల్ ఆఫీసర్ల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** జిల్లాలోని వివిధ శాఖల అధికారులు అంతా కలిసి సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, విధుల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయవద్దని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి కలెక్టరేట్ లోని ఐడివోసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జడ్పీ సీఈవో, జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) విజయలక్ష్మీ, జిల్లా పంచాయతీ అధికారి నారాయణ రావు లతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్ని గ్రామాల స్పెషల్ ఆఫీసర్లతో సుమారు రెండు గంటల పాటు సుదీర్ఘంగా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జీపి ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులతో కలిసి సమన్వయంతో పనిచేస్తేనే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రతీ రోజూ గ్రామంలో పర్యటిస్తూ ప్రజాసమస్యలను గుర్తించి వాటి పరిష్కార మార్గాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ఫాగింగ్ చేయాలని కోరారు. కొన్ని గ్రామాలల్లో పంచాయతీ కార్యదర్శుల పనితీరు సరిగా లేదని ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాలల్లో విధులు నిర్వర్తించే సెక్రటరీలే తనకి బలం, బలగం అని, వారు(సెక్రటరీలు) బాగా పనిచేస్తేనే మంచి పేరు వస్తుందని ఈ సందర్భంగా అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, అందుకు ఎన్ని నిధులైనా ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన ప్రతీ పేద కుటుంబానికి సంక్షేమ పథకాలను ఎలాంటి పైరవీలకు తావులేకుండా అధికారులు సంక్షేమ పథకాలను అందించేలా చూడాలని సూచించారు.

# తెలంగాణ దళిత పరిరక్షణ సమితి నంగునూరు మండల అధ్యక్షులుగా సుండు పరశురాములు



**అక్షర విజేత నంగునూరు:-** తెలంగాణ దళిత పరిరక్షణ సమితినంగునూరు మండలఅధ్యక్షునిగా సుండుపరుశరాములు ను నియమించడం నియామక పత్రం రాష్ట్ర అధ్యక్షులు దబ్బెట శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో , రాష్ట్ర నాయకులు లింగాలబాబు,మరియు జిల్లా అధ్యక్షులు నడిమింటి కిషోర్,గారు మరియు దళిత నాయకులు ఐరేని మల్లేష్, పుల్లూరు మహేందర్, ఐరేనీ అనీల్,తదితరులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా సుండు పరశురాములు మాట్లాడుతూ నాపైనమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర మరియు జిల్లా నాయకత్వానికి ప్రత్యేక దళిత ఉద్యమ నమస్కారాలు తెలియజేస్తూ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా దళితుల శ్రేయస్సు కొరకు దళిత సంక్షేమం కోసం దళితులపై జరుగుతున్నటువంటి దాడులను దౌర్జన్యాలను అన్యాయాలను అక్రమాల నుండి పరిరక్షించేందుకు నా వంతు కృషి చేస్తానని మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు చూపిన బాటలో నడుస్తానని తెలపడం జరిగింది.

## మహిళా శక్తి పథకాలను సద్వినియోగం చేసుకోండి -డిపిఎం రవి



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** మహిళా శక్తి పథకాలను సద్వినియోగం చేసుకొని..మహిళలు ఆర్థికంగా ఎదగాలని డిపిఎం రవి మహిళా శక్తి లబ్ధిదారులకు పిలుపునిచ్చారు. గురువారం సెర్ప్ – జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ..వెలుగు మండల సమాఖ్య మొగుళ్ళపల్లి ఆధ్వర్యంలో మహిళా శక్తి పథకాలు (పాడి గేదెలు, ఆవులు, పెరటి కోళ్ల పెంపకం లబ్ధిధారులకు మండల కేంద్రంలోని రైతు వేధికలో మండల సమాఖ్య అధ్యక్షురాలు బండారి మంజుల అధ్యక్షతన మహిళా శక్తి లబ్ధిధారులకు అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి డిపిఎం రవి మహిళా శక్తి లబ్ధిధారులను ఉద్దేశించి మాట్లాడారు. పీ.ఎం.ఇ.జీ.పీ పథకం కింద 35 శాతం సబ్సిడీతో బ్యాంకు ద్వారా మహిళా శక్తి లబ్ధిదారులకు లోన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం వెటర్నరీ డాక్టర్ రాకేష్ మాట్లాడారు. పాడి గేదేలు,ఆవుల రకాలు, ఫీడింగ్ ఎలా చేయాలి, ఎన్ని లీటర్ల పాల దిగుబడి చేయొచ్చు, ఏ ఏ వ్యాధులు వస్తాయి. ఎలా వైద్యం చేయాలనే విషయాలపై లబ్ధిధారులకు అవగాహనణ కల్పించారు. పెరటి కోళ్లు, నాటు కోళ్ల పెంపకంలో 4, 5 నుంచి 6 వారాల వరకు లాభాలు పొందవచ్చున్నారు. ఈ సదస్సులో ఎంపీడీవో హుస్సేన్, డిపిఎం నారాయణ, ఏపీఎం అంబాల రవివర్మ, ఏపీఓ హలీమ్, ఆకినపల్లి ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ అనిల్, సీసీలు బాపురావు, శ్రీనివాస్, ప్రవీణ్, విఓఏలు, మహిళా శక్తి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గణేష్ మిత్రమండలి వినాయకుడు కి ఘనంగా పూజలు

**అక్షర విజేత మందమర్రి** మందమర్రి పట్టణంలోని యాపల్ ప్రాంతంలో శ్రీ గణేష్ మిత్రమండలి వారు అనేక సంవత్సరాలుగా అత్యంత ఘనంగా గణపతి నవరాత్రులను నిర్వహించుకుంటున్నారు. లలిత పారాయణం ,కుంకుమ పూజలు, అన్న సమారాధన కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించుకుంటున్నారు. శుక్రవారం రోజున మందమర్రి ఎస్ ఐ రాజశేఖర్ దంపతులు గణనాథుడీని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఎస్ఐ దంపతులకు చిరు సత్కారంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎస్ఐ మాట్లాడుతూ.. అత్యంత ఘనంగా ప్రశాంతంగా గణపతి నవరాత్రులు నిర్వహించుకోవడం జరుగుతుందని, ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, శాంతిభద్రతల దృష్ట్యా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. గణపతి నిమజ్జనాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.



# మార్కెట్ యార్డులను బలోపేతం చేసి రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటాం

**-ఇప్పటి వరకు 22 లక్షల మందికి రుణమాఫీ చేశాం**

**-జిల్లాను సస్యశ్యామలం చేస్తాం**

**-మంత్రి తుమ్మల నాగేశ్వరావు**

**- అలంపూర్ మార్కెట్ కమిటీ రాష్ట్రంలోని అన్ని మార్కెట్ కమిటీలకు ఆదర్శంగా నిలవాలి**

**- మంత్రి జూపల్లి కృష్ణారావు**







**అక్షర విజేత అలంపూర్** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మార్కెట్ కమిటీలను బలోపేతం చేసి మద్దతు ధర వచ్చే విధంగా ప్రతి రైతును ఆదుకుంటామని ఎన్ని అడ్డంకులు, ఒడిదుడుకులు ఎదురైనా రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం అలంపూర్ చౌరస్తా వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి పుష్పమ్మ వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గాన్ని మంత్రుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఉప్పరి దొడ్డప్ప, వైస్ చైర్మన్ గా కుమార్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనేక సమస్యలు ఒడిదుడుకుల మధ్య ఉన్న ఇచ్చిన మాట ప్రకారం అడ్డంకులను దాటుకుంటూ రైతులకు రుణమాఫీ చేశామని పేర్కొన్నారు. ఇప్పటివరకు 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయలను వారి ఖాతాలో వేసినట్లు తెలిపారు. తెల్ల రేషన్ కార్డు లేని మూడు లక్షల మంది రైతులకు కూడా ఈ నెల చివరికి కల్ల రెండు లక్షల రుణమాఫీ చేస్తామని పేర్కొన్నారు. రుణమాఫీ కోసం అనేక నిబంధనలు పెట్టామని ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆంక్షలు లేని రుణమాఫీ తమ లక్ష్యం అన్నారు. రైతులు తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని కోరారు. రుణమాఫీ అనంతరం రైతు భరోసాను కూడా విడుదల చేస్తామని తెలిపారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అందులో భాగంగా అలంపూర్ నియోజకవర్గం సస్యశ్యామలం చేయటం కోసం మల్లమ్మ కుంట రిజర్వాయర్ను పూర్తి చేస్తామని వెల్లడించారు. గద్వాల జిల్లా విత్తనపత్తికి దేశంలోనే మంచి డిమాండ్ ఉందని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి దళారుల చేతుల్లో రైతులు మోసపోకుండా ఉండే విధంగా రైతులకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు. రైతులు హార్టికల్చర్ వైపు దృష్టి మరల్చి అధిక ఆదాయం వచ్చే వ్యవసాయ నవీన పద్ధతులు అవలంబించాలని మంత్రి అన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా సస్యశ్యామలం అయితే తెలంగాణ యావత్తు సస్యశ్యామలం అవుతుందని అన్నారు. ఐజ వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధి కొరకు ప్రత్యేక దృష్టిసారిస్తామని మంత్రి తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం చేసే విధంగా ముఖ్యమంత్రితో మాట్లాడి పరిహారం ఉద్యోగం అందేలా చూస్తామన్నారు. బీచుపల్లి ఆయిల్ మిల్లును వచ్చే వచ్చే ఏడాది చివరి నాటికి రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ పాలమూరు జిల్లా వాసుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పథంలో నడిపిస్తారని తెలిపారు. మార్కెట్ యార్డ్ పాలకమండలి అనునిత్యం రైతులకు అందుబాటులో రైతుల సమస్యలు తీర్చాలని సూచించారు. ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. అంతకుముందు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంపత్ కుమార్ తో కలిసి ఐదువ శక్తి పీఠమైన జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు . ప్రమాణ స్వీకారానికి విచ్చేసిన మంత్రులకు జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎర్రబెల్లి చౌరస్తా, అలంపూర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, కొత్తగా ప్రమాణస్వీకారం చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ గౌడ్, డైరెక్టర్లు, ఆర్డిఓ రామచందర్, మార్కెటింగ్ ప్రాంతీయ ఉపసంచాలకులు ప్రసాదరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ స్థానిక తాజా మాజి ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిమజ్జనోత్సవాలు వైభవంగా నిర్వహించాలి

**-భక్తిశ్రద్ధలతో వేడుకల చేపట్టాలి -ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే -ఆది శ్రీనివాస్**

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి సిరిసిల్లలో పరిశీలన**



**అక్షర విజేత వేములవాడ** ఈ నెల 17 వ తేదీన సిరిసిల్లలో నిమజ్జనోత్సవాలు వైభవంగా నిర్వహించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల కేంద్రంలో నిమజ్జనోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు సిరిసిల్ల మానేరు తీరంలో చేస్తుండగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఆయా శాఖల అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు. వేడుకలకు ప్రభుత్వం సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. అధికారుల సూచనలు మండపాల నిర్వాహకులు, యువత, స్థానిక ప్రజాప్రతినిధులు పాటించి, సహకరించాలని కోరారు. ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో చేసుకోవాలని పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ నిబంధన మేరకు సౌండ్ బాక్స్ లు పెట్టుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని, వేడుకలు విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్, సెస్, మత్స్య, పోలీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టే ఏర్పాట్లపై చర్చించారు. కావాల్సిన క్రేన్స్, జేసీబీలు, విద్యుత్ దీపాలు, నీటి సదుపాయం కల్పించాలని కమిషనర్ ను ఆదేశించారు. అన్ని మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా నిర్ణీత సమయానికి తరలించి, సహకరించాలని కోరారు. మత్స్య శాఖ, అగ్ని మాపక శాఖలు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని విప్ సూచించారు.

## మున్సిపల్ ఆద్వర్యంలో ఏర్పాట్లు

సిరిసిల్ల మున్సిపల్ ఆద్వర్యంలో నిమజ్జనానికి ఈ నెల 17-09-2024 నుంచి 18-09-2024 వరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. సిరిసిల్ల మానేరు తీరంలో బారికేడ్లు, టెంట్లు, నీటి వసతి, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్, క్రేన్లుకు కలిపి మొత్తం 62 మందిని,

10 మంది ఈతగాళ్ళు, వైద్య ఆరోగ్య శాఖ కేంద్రం, ప్రతి దానికి సంబంధించి సిబ్బందిని షిఫ్ట్ ల వారీగా నియమించారు. వారి పర్యవేక్షణకు ఒక ప్రత్యేక అధికారి నియమించారు.

అలాగే సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు, చంద్రంపేట, ముష్టిపల్లి, చిన్న, పెద్ద బోనాల, పెద్దూర్, సర్దాపూర్లో అధికారులను నియమించారు.

## జిల్లాలో 2200 విగ్రహాలు

జిల్లాలో మొత్తం 2200 వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 400, వేములవాడ పట్టణంలో 300, ఆయా మండలాలు, గ్రామాల్లో కలిపి మొత్తం దాదాపు 2200 ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా నిర్ణీత సమయానికి విగ్రహాలను నిమజ్జనానికి తరలించాలని, వేడుకలు విజయవంతంగా ముగిసేలా సహకరించాలని కోరారు.

ఇక్కడ మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా, ఆర్డీవో రమేష్, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్, తహసిల్దార్ ఎండీ షరీఫ్ మొహియొద్దీన్ ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఎన్ఆర్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**-అన్న ప్రసాదం దాత సముద్రాల రాకేష్ ఆశ్రిత**





**అక్షరవిజేత, దేవరకొండ :** వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దేవరకొండ పట్టణ లో బి ఎన్ ఆర్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున విఘ్నేశ్వరస్వామి వారికి ప్రత్యేక అర్చనలు, మహిళా భక్తులచే కుంకుమ పూజలు జరిపించారు అనంతరం బి ఎన్ ఆర్ యూత్ సభ్యులు నిర్వహించిన విఘ్నేశ్వర స్వామి అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న సముద్రాల రాకేష్ మాట్లాడుతూ వినాయక మండపంలో పిల్లలు పెద్దలు తేడా బేధం లేకుండా పాల్గొని ఎంతో చక్కగా పూజా కార్యక్రమం నిర్వహించారు వినాయక భక్తిశ్రద్ధలు ఎల్లప్పుడూ కానీవాసులకు కలగజేయాలని కోరుకున్నారు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కాలనీ వాసులు దేవరకొండ వాసులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి ఎన్ ఆర్ యూత్ కమిటీ సభ్యులు తాళ్ల శ్రీధర్ గౌడ్, కవిటి శ్రీకాంత్, మహేష్, వనం విశ్వ సాయి, హరీష్ రాము దువ్వ తేజ, అజ్జు ప్రవీణ్, యశ్వంత్ సన్నీ, బన్నీ , పానగంటి శ్రీను, అశోక్, గోవింద సత్యం, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో చెలరేగిన మంటలు

**-మంటలను ఆర్పిన కుకునూరుల్లి పోలీసులు**

**- అభినందనలు తెలిపిన ప్రయాణికులు**



**అక్షర విజేత కొండపాక (కుకునూరుపల్లి)** కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మెదినీపూర్ బస్సు స్టేజ్ వద్దకరీంనగర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కరీంనగర్ నుండిసికింద్రాబాద్ వెళ్తుంది. ఒక్కసారిగా

బస్సుఇంజన్లో అకస్మాత్తుగా మంటలు పొగలు రావడంతో డయల్ 100 కాల్ చేశారు. సమాచారం అందుకున్న కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటనా స్థలానికి బయలుదేరి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వెంటనే అందులో ఉన్న ప్యాసింజర్ అందర్నీ కిందికి దిగమని తెలపగానే అందరూ కిందికి దిగినారు. ఇంజన్లో నుండి మంటలు, పొగలు వస్తుండగా వెంటనే నీళ్లు తెప్పించి మంటలు ఆర్పినారు. బస్సులో ఉన్న ప్రయాణికులు

పోలీసులు వచ్చి ఎలాంటి ప్రమాదం జరగకుండా వెంటనే స్పందించి మంటలు ఆర్పిన కుకునూరు పల్లి పోలీసులను అభినందించారు. పోలీస్ కమిషనర్ బి.అనురాధ కుకునూరు పల్లి పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించినందుకు ఎస్ఐ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ రమణమూర్తి, సిబ్బంది శేఖర్, శ్రీనివాస్, రాకేష్, వంశీ లను అభినందించారు.

# చిన్నారిని ఆశీర్వదిస్తున్న ఎర్రబెల్లి పున్నం చందర్ రావు



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని వనం దేవేంద్ర-భద్రయ్య దంపతుల కుమార్తె చి: లాస్య నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు చిన్నారిని ఆశీర్వదించారు. లాస్య నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని దీవించారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించిన పోలీసులు




**అక్షర విజేత కొండపాక (కుకునూరుపల్లి)** విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్,ఇవిటీజింగ్,పోక్సో,షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి,అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దని,సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు -ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ శ్యామల తెలిపారు.శుక్రవారం కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్న కిష్టాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత అని తెలియజేశారు.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు.డ్రగ్స్ ,ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని, సామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాంచంద్రారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొట్లపల్లి గ్రామంలో అన్నప్రసాద కార్యక్రమం

**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని మొట్లపల్లి గ్రామంలో గల గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బస్టాండ్ దగ్గర గల మండపం వద్ద అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన ప్రసాద కార్యక్రమానికి చిలుకూరి జగన్ మోహన్ రెడ్డి దంపతులు తమ సొంత ఖర్చులతో నిర్వహించారు. అన్నదాన ప్రసాద కార్యక్రమానికి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిలుకూరి జగన్ మోహనరెడ్డి. మరియు కమిటీ సభ్యులు మాట్లాడుతూ. .గ్రామ ప్రజలు ఆయురా రోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, పిల్ల పాపలతో, పాడి పంటలతో కలకాలం వర్ధిల్లాలని గణపతి దేవున్ని వేడుకున్నట్లు వారు తెలిపారు.



# రాజు గారి రాంపురం ఇసుక క్వారీలో అక్రమాలపర్వం

**-వారం పది రోజుల నుండి లోడింగ్ కోసం వచ్చిన లారీ డ్రైవర్లను పట్టించుకోని రేసింగ్ కాంట్రాక్టర్**

**-టిఎస్ఎండిసి పిఓ ఇసుక లోడింగ్ కి1500 లేచెల్లించాలి అంటే రాంపురం క్వారీలొ అందుకు విరుద్ధంగా 6000 చెల్లిస్తేనే లోడ్ చేస్తానంటూ బిస్మించుకు కూర్చున్న రేసింగ్ కాంట్రాక్టర్**

**-నిజాలు నెగ్గు తేల్చే రిపోర్టర్లను క్వారీ చుట్టుపక్కలకు రానీయకుండా బెదిరింపులకు పాల్పడుతున్న క్వారీ యాజమా**



**అక్షర విజేత వాజేడు** ములుగు జిల్లా వాజేడు మండలం రాంపురం క్వారీలో నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అన్నట్టు తయారయింది రాజుగారి రాంపురం ఇసుక క్వారీలో గత 15 రోజుల నుండి డీడీలు తీసుకొని లోడింగ్ కోసం వచ్చిన లారీ డ్రైవర్లు భార్య పిల్లలను వదిలేసి రోడ్డుమీద దిక్కులేని పక్షుల్లాగా కాలం వెళ్లదీస్తుంటే రాంపురం ఇసుక క్వారీ యాజమాన్యం మాత్రం ములుగు జిల్లాలోని మా రూటే సపరేటు అంటూ మేము చెప్పిందే వేదం మా మాటే వినాలి లేకుంటే మీరేం చేస్తారో చేసుకోండి అంటూ లారీ డ్రైవర్లను 15 రోజుల నుండి ముప్పు తిప్పలు పెడుతూ లోడింగ్ చేయకుండా అష్ట కష్టాలు పెడుతుండడంతో ఆగ్రహించిన లారీ డ్రైవర్లు క్వారీ దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా లారీ డ్రైవర్లు లోడింగ్ 1500 చెల్లిస్తాము పై అధికారులు చెప్పిన మాట ప్రకారం మాకు లోడింగ్ చేయండి అంటూ ఆవేదన వెలుగుచ్చారు అందుకు విరుద్ధంగా క్వారీ యాజమాన్యం 1500 కాదు 4500 నుండి 6000 రూపాయలు ఇస్తేనే లారీలు లోడింగ్ చేస్తాము లేకపోతే మీ దిక్కున కాడ చెప్పుకోండి అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు అని లారీ డ్రైవర్లు ఆవేదన చెందుతున్నారు ఒకప్పటి రాజుల కాలం అనుకుంటున్నారా లేక ఒక రాజ్యానికి రాజు అనుకుంటున్నాడోఏమోగానీ రాజు గారి క్వారీ అంటేనే ప్రజలు రిపోర్టర్స్ లారీ డ్రైవర్లు బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీయాల్సిన రోజులు దాపురించాయని రాంపురం క్వారీ విషయాలు తెలిసినవారు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు ఇంత జరుగుతున్నా రాంపురం ఇసుక క్వారీపై పై అధికారులు రెవిన్యూ టిఎస్ఎండిసి పర్యావరణం శాఖల అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారు ఎవరికీ అంత పట్టకపోవడం జిల్లాలో చర్చనీయాంశమవుతోంది ఇకనైనా సంబంధిత అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకొని రాంపురం ఇసుక క్వారీని చట్టానికి విరుద్ధంగా చేసిన ఇసుక డంపులని సీజ్ చేయాలని పలువురు కోరుతున్నారు.

# అక్రిడేషన్ తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరిని సమానంగా చూడాలి



**అక్షర విజేత పటాన్చెరు** అక్రిడేషన్ తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరిని సమానంగా చూడాలని జర్నలిస్టులందరూ పటాన్చెరు డిఎస్పి రవీందర్ రెడ్డిని శుక్రవారం కలిసి వివరించారు. ఎలాంటి వివక్షత లేకుండా, చిన్నా,పెద్ద అనే తారతమ్యం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరిని ఒకే విధంగా చూడాలని కోరారు.అక్రిడేషన్ లేకపోతే వారు జర్నలిస్టులు కారు అనే ధోరణి పోవాలని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఎందరో జర్నలిస్టులు ఎలాంటి ప్రభుత్వ పథకాలు,ఇండ్ల జాగలు పొందకుండా ఎన్నో యేండ్లుగా వర్కింగ్ జర్నలిస్టులుగా కష్టపడి పనిచేస్తున్నారని గుర్తుచేశారు.వారిని వేరు చేసి చూడొద్దని కోరారు. అలాగే బిల్డర్ల వద్ద అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్న జర్నలిస్టులపై చర్యలు తీసుకోవాలని,వారి సమాచారం కూడా మీకు తెలియజేస్తామని డీఎస్పీకి సూచించారు.

డిఎస్పి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.... పాత్రికేయ మిత్రులు నా మాటలను వక్రీకరించి రాశారు నేను అక్రిడేషన్, నాన్ అక్రిడేషన్ అనే పదాలు వాడలేదని, సంస్థ గుర్తింపు లేకుండా, ఐడి కార్డులు లేకుండా తిరుగుతున్న నకిలి విలేకరులపై కఠిన చర్యలు తీసుకుంటామని మాత్రమే చెప్పానని వివరణ ఇచ్చారు. అదేవిధంగా వర్కింగ్ జర్నలిస్టులందరినీ సమానంగా గుర్తిస్తామని అన్నారు.

# గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

## -అమీన్ పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్



**అక్షర విజేత పటాన్చెరు** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా అమిన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసినటువంటి వివిధ కాలనీల గణనాథులను మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ దర్శించుకున్నారు.అదేవిధంగా మండల పరిధిలోని పటేల్ గూడా గ్రామపంచాయతీ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హఫీజ్ పేట లోని గణనాథాలను దర్శించుకోవడం అదేవిధంగా గణనాథుల నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొని గణ నాదులను దర్శించుకున్నారు. వివిధ మండపాలకు చెందిన గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అమీన్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఆ గణనాథుడి ఆశీస్సులతో పెద్ద ఎత్తున వినాయక చవితి ఉత్సవాలు జరుపుకుంటున్న ప్రజలందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఇదేవిధంగా ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతు కోరుతున్నానని తెలిపారు. అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని గణేష్ ఉస్తవ కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# కాంగ్రెస్ పార్టీ జోలికి వస్తే ఖబర్దార్

## - కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరి లింగారావు



**అక్షర విజేత కొండపాక** తెలంగాణ రాష్ట్రంలో ప్రాంతీయ విభేదాలు సృష్టించి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్న కౌశిక్ రెడ్డి జాగ్రత్తగా ఉండాలని మరోసారి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని ఖబర్దార్ అంటూ కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరి లింగారావు హెచ్చరించారు. శుక్రవారం వెలికట్ట ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొండపాక మండల అధ్యక్షులు వాసరి లింగారావు మాట్లాడుతూ పట్టుమని శాసన సభ్యుడిగా ఎన్నిక అయ్యి హుందాగా వ్యవహారించాల్సింది పోయి ఏడాది కాకుండానే రాష్ట్రంలో రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్న కౌశిక్ రెడ్డి అవగాహన లేమితో మాట్లాడుతున్నాడని అన్నారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన ఎమ్మెల్యేలను టీఆర్ఎస్ లో చేర్పించుకున్నప్పుడు చీరలు గాజులు ఇచ్చి చేర్పించుకున్నారా అని అన్నారు. మహిళలను కించపరిచేలా కౌశిక్ రెడ్డి ప్రవర్తించాడని రాష్ట్ర మహిళలు ఆయనను తగిన బుద్ధి చెప్తారని అన్నారు. రాష్ట్ర ప్రజలు వీరు చేసిన అరాచకాల వల్లనే ప్రతిపక్షంలో కూర్చోబెట్టిన ఇంకా సిగ్గు రావడంలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమలు చేస్తున్న పథకాలను నాచ్చి ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాలను అభివృద్ధి చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని మీలాగా డబ్బులు ఆశ చూపించిచేర్పించుకోవడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న కౌశిక్ రెడ్డి పదవి వ్యామోహంతో కాంగ్రెస్ పార్టీ రహస్యాలన్నీ కేసీఆర్ కు చెప్పారని అందుకే కెసిఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో జీర్ణించుకోలేక కౌశిక్ రెడ్డి పిచ్చికుక్కలాగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ జోలికొస్తే ఊరుకోభోమని సీఎం రేవంత్ రెడ్డి మంత్రులను ఎమ్మెల్యేలను ఏమైనా అంటే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. సీనియర్ ఎమ్మెల్యేగా ఉన్న హరీష్ రావు అర్థంపర్థం లేకుండా వ్యవహరిస్తున్న కౌశిక్ రెడ్డిని మందలించాల్సింది పోయి ఆయనతోపాటు లా అండ్ ఆర్డర్ దెబ్బతినేలా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. హద్దు మీరి ప్రవర్తిస్తున్న బీఆరెస్ నాయకులను పోలీసులు అదుపులో పెట్టాలని రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు.

# రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు కుకునూరుపల్లి విద్యార్థుల ఎంపిక




రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులు శ్రవణ్ జిశాన్అలీ నీ ఈ క్రీడలో చక్కటి శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ క్యాతం రాజ్ కుమార్ ను ప్రధానోపాధ్యాయులు బచ్చలి సత్తయ్య ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పిఎన్ఆర్ ట్రస్ట్ అధినేత పోల్కంపల్లి నరేందర్ పలువురు అభినందించారు.

**అక్షర విజేత కొండపాక (కుకునూరుపల్లి)** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుకునూరుపల్లి లో గురువారం జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపికయ్యారు. సబ్ జూనియర్ అండర్ 15 క్రీడా పోటీలకు ఉమ్మడి మెదక్ జిల్లా తరపున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుకునూరుపల్లి నుండి ఇద్దరు బాలురు సిహెచ్.శ్రవణ్ ,ఎండి జీషన్ ఎంపికయ్యారు. వీరు ఈనెల 14, 15వ తేదీలలో హనుమకొండలో జరిగే సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బచ్చలి సత్తయ్య,ఫిజికల్ డైరెక్టర్ క్యాతం రాజ్ కుమార్ తెలియజేశారు.

ఎంపికైన క్రీడాకారుల కు కుకునూరుపల్లి తాజా మాజీ సర్పంచ్ పోల్కంపల్లి నరేందర్ క్రీడా దుస్తులు వారి ఖర్చుల నిమిత్తము రూ.3 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి దాతృత్వాని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుకునూరు పల్లె విద్యార్థులు క్రీడల్లో రాణించడం ఆనందంగా ఉందని తెలిపారు భవిష్యత్తులో జాతీయస్థాయిలో కూడా ఆడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా

# మరిపెడ ఉన్నత పాఠశాల లో ఘనంగా జాతీయ హిందీ దినోత్సవం



**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ మున్సిపాలిటీలోని మరిపెడ ఉన్నత పాఠశాలలో జాతీయ హిందీ దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతర రావు గారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో హిందీ అధికార భాషగా ఉందని, దేశంలోని వివిధ ప్రాంతాలకు ఎక్కడికి వెళ్లినా హిందీలో మాట్లాడితేనే కానీ విషయాలు అర్థం కావని చెప్పారు. 1949లో మొదటిసారిగా హిందీని అధికార భాషగా చేయడం జరిగిందని, అప్పటినుండి ప్రతి సంవత్సరము సెప్టెంబర్ 14న జాతీయ హిందీ దినోత్సవం జరుపుకుంటున్నామని చెప్పారు. కాబట్టి హిందీ ఉపాధ్యాయులు చెప్పే విషయాన్ని అందరూ జాగ్రత్తగా విని, హిందీ నేర్చుకోవాలని, అందువల్ల దేశవ్యాప్తంగా ఎక్కడికి వెళ్లినా కూడా మనకు ఇబ్బందులు ఉండవని అన్నారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులు సురేష్ మరియు అనిత ల ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ రకాలైన పోటీలు: వ్యాసరచన, పద్య పఠనం, చిత్రలేఖనం, కవితలు, కవి పరిచయాలు, ఉపన్యాసాలు, పాటలు, నృత్యాలు తదితర పోటీలు నిర్వహించి విజేతలకు, పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. చివరగా హిందీ ఉపాధ్యాయులకు పుష్పగుచ్చాలు, శాలువాలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్ బయగాని, ఉపాధ్యాయులు జనార్ధనా చారి, దేవుల, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న , శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహేదాబేగం, బాబురావు, రాజకుమారి, సుధా, మంజుశ్రీ, పద్మ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అమీన్ పూర్ మున్సిపాలిటీలో వైభవంగా కొనసాగుతున్న వినాయక చవితి ఉత్సవాలు

## - విగ్నేశ్వరుని దర్శించుకుని అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్



**అక్షర విజేత పటాన్చెరువు** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల భాగంగా అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ శివాలయం × రోడ్ వద్ద శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని, జయలక్ష్మీ నగర్ కాలనీ లోని వినాయక మండపంలో ప్రతిష్టించిన స్వామివారిని దర్శించుకున్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ గారు.

# ఉరి వేసుకుని ఒక యువకుడు ఆత్మహత్య



**అక్షర విజేత పిట్లం** క్షణికావేశంలో యువకుడు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన పిట్లం మండలంలోని తిమ్మ నగర్ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కామరెడ్డి జిల్లా పిట్లం మండలంలోని తిమ్మ నగర్ గ్రామానికి చెందిన బొమ్మల నాందేవ్ సన్నాఫ్ సాయిలు, వయస్సు 23 కులం ముదిరాజ్ ఎటువంటి పనిచేయకుండా ఖాళీగా ఉంటున్నాడని తల్లిదండ్రులు మందలించగా క్షణికావేశంలో శు క్రవారం నాడు తేదీ 13 9 20 24 తెల్లవారుజామున 6 గంటలకు తిమ్మానగర్ గ్రామ శివారులో వాళ్ల పొలానికి దగ్గరలో గల వేప చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు అని మృతుని తండ్రి సాయిలు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పిట్లం ఎస్ఐ రాజు తెలిపారు. మృతునికి ఇంకా పెళ్లి కాలేదని మృతుని కుటుంబీకులు తెలిపారు.

# ఘనంగా మహిళల కుంకుమ పూజ లలిత పారాయణం



**అక్షర విజేత మందమర్రి** పట్టణంలోని వినాయక మండపాలలో శుక్రవారం సందర్భంగా సామూహిక కుంకుమ పూజ లలితా పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా. మాట్లాడుతూ లలిత పారాయణం నిర్వహించడం వల్ల అమ్మవారి అనుగ్రహ శక్తి కలుగుతుందని పేర్కొన్నారు. ప్రతి మహిళ తప్పకుండా శుక్రవారం సందర్భంగా కుంకుమ పూజ చేయాలని వారు సూచించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు,కమిటీ సభ్యులు ,మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సాకలి బాలేష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఆపద్బాంధవుడు .!

## -తాజా మాజీ జెడ్పిటిసిమహేష్ గుప్తా.



**అక్షర విజేత, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని కొంతాన్ పల్లి గ్రామంలో చాకలి బాలేష్ భార్య రేణుక అనారోగ్యంతో మరణించరూ గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న శివ్వంపేట తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ నాగేశ్వరావు ,తాజా మాజీ ఎంపీటీసీ ఆకుల ఇందిరా శ్రీనివాస్ ,మండల పార్టీ ఉపాధ్యక్షులు జగ్జీవన్ రెడ్డి ,గ్రామ కమిటీ అధ్యక్షుడు సంతోష్ కుమార్ ,తాజా మాజీ ఉపసర్పంచ్ ఆకుల సంధ్యారాణి శివకుమార్, మాజీ సర్పంచ్ జంగం దేవలింగం, తాజా మాజీవార్డు సభ్యులు గుండు శంకర్ ,చాకలి శ్రీనివాస్ ,గొల్ల యాదగిరి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల వినాయక మండపాల దగ్గర అన్నదాన కార్యక్రమం



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపాలిటీ బజార్ తాసిల్దార్ ఆఫీస్ నూతన రామాలయంలో జాన పహాడ్ రోడ్ లోని రాఘవేంద్ర కాలనీ దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నేరేడుచర్ల పట్టణంలోని మున్సిపాలిటీ బజార్లో నూతన రామాలయం రాఘవేంద్ర కాలనీ ఏర్పాటు చేసిన గణేష్ మండపం దగ్గర మహా అన్న ప్రసాదం పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులుకొణతం చిన్న వెంకటరెడ్డి, నూతన రామాలయంఅధ్యక్షుడుకొణతం సత్యనారాయణ రెడ్డి , సహకార సంఘం చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి,
విజయదుర్గా ఆలయ కమిటీ చైర్మన్ కొణతం ఆదిరెడ్డి నా గండ్ల శ్రీధర్ నేరేడుచర్ల ఎస్సై రవీంద్ర కుమార్ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ వైస్ చైర్మన్ అలక సరితా సైదిరెడ్డి కట్టా గణేష్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డికౌన్సిలర్లు వేమూరి నాగమణినారాయణ రెండో వార్డ్ కౌన్సిలర్ రణపంగా నాగయ్య విజయదుర్గా ఆలయ కమిటీ చైర్మన్ఆదిరెడ్డి, రాచకొండ మాధవ్ తాటికొండ సత్యనారాయణ రెడ్డి శ్రీ రామ్ రెడ్డి వ్యాపారవేత్త రావులపల్లి ప్రసాద్ గుమ్మడిల్లివెంకన్న చింతమల్ల సైదులు పాండు నాయక్ సింగిల్ విండో డైరెక్టర్ దేవులపల్లి శంకరాచారి తాటికొండ వెంకటరెడ్డి ఇనపాల పిచ్చిరెడ్డి కుంకు చిన్నయ్య మోహన్రావు శ్రీనివాస్ కొణతం రాంరెడ్డి సంకల మద్ది లీలామణిషా రెడ్డి నూకల వెంకట్ రెడ్డి జెట్టి వెంకన్న శంకర్ రెడ్డి పొన్నం సుఖేందర్ గౌడ్ గజ్జల కోటేశ్వరరావు వజ్రం సత్యనారాయణ రాగిరెడ్డి వీరారెడ్డి ఉప్పల పుల్లయ్య ఊట్కూర్ నటరాజ్ నూతన రామాలయ కమిటీ సభ్యులు మున్సిపాలిటీ బజార్లోని గణేష్ నిమగ్న కమిటీ సభ్యులు రాఘవేంద్ర కాలనీ వినాయక కమిటీ సభ్యులుతదితరులు పాల్గొన్నారు

# ఎర్రజెండా ముద్దుబిడ్డ మర్రి పెల్లి వెంకయ్య

**-సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి**





అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి తన జీవితాంతం నికార్సైన కమ్యూనిస్టు యోధుడిగా మర్రి పెల్లి వెంకయ్య జీవించారని ఎర్రజెండా ముద్దుబిడ్డ మరిపెల్లి వెంకయ్య అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చీదెళ్ల గ్రామ0లో కామ్రేడ్ మరిపల్లి వెంకయ్య చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనేక పోరాటాలకు త్యాగాలకు నిలయమైన చీదేళ్ల గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టిన మర్రిపెల్లి వెంకయ్య తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశారని అన్నారు.చదువు, లేకున్నా పార్టీ నిర్ణయాలను, విధానాలను తూచా తప్పకుండా అమలు చేశారని అన్నారు. చీదెళ్ళ గ్రామంలో అనేక నిర్బంధాలు,ఆటంకాలు, శత్రువుల దాడులు వచ్చిన వాటిని తిప్పి కొట్టడంలో వెంకయ్య ముందు ఉండేవాడని అన్నారు. శత్రువుల బారి నుండి కమ్యూనిస్టు పార్టీని,కార్యకర్తలను కాపాడడంలో వెంకయ్య చూపిన తెగువ మరువలేనిది అన్నారు. గ్రామంలో దొరలు, భూస్వాములు చేస్తున్న ఆగడాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి దొరలకు,భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలుచేశారని అన్నారు.భూస్వాములు మరిపెల్లి వెంకయ్య పై అనేక తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించిన అదరకుండా, బెదరకుండా జైలు జీవితాన్ని గడిపారని అన్నారు.తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన గొప్ప నాయకుడు మరిపెల్లి వెంకయ్య అన్నారు.తన కుటుంబాన్ని మొత్తంకమ్యూనిస్టు పార్టీలో ఉంచడంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. తన పెద్ద బిడ్డకు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం పేరు తన కుమారుడికి కమ్యూనిస్టు యోధుడు కొండపల్లి సీతారాములు పేర్లు పెట్టాడనిఅన్నారు. ఎన్నో ప్రలోభాలకు గురై పార్టీలు మారుతున్న ఈ రోజుల్లో తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి కడదాక కమ్యూనిస్టు యోధుడిగా నిలబడి ఆ గ్రామ ప్రజల మన్నుల చొరగొన్న మంచి వ్యక్తిత్వం కలిగిన మహా నాయకుడు వెంకయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మా ది వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, మండల కార్యదర్శి రణపంగా కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కన్వీనర్ బొప్పని పద్మ , సిపిఎం సీనియర్ నాయకుల గుంజ వెంకటేశ్వర్లు, మడ్డి అంజిబాబు, జంపాల స్వరాజ్యం, గుర్రం గోపాల్ రెడ్డి, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, కొండమీద రాములు, వెన్న వెంకట్ రెడ్డి, జయమ్మ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బాలికలపై హాస్టల్ వార్డెన్ అసభ్యకర ప్రవర్తన

**-బగ్గుమన్న విద్యార్థి సంఘాలు.**
**-విద్యార్థులపై హాస్టల్ వార్డెన్ బెదిరింపులు.**
**-వార్డెన్లను,రిసెప్షన్ ను తొలగించాలంటూ విద్యార్థుల నిరసన ధర్నా.**
**-ఎట్టకేలకు స్పందించిన యాజమాన్యం.**
**-ముగ్గురిని తొలగించిన యాజమాన్యం.**
**-ఇలాంటి ఘటనలు జరిగితే ఎవరిని వదిలేది లేదు.**





అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో: మేధా పాఠశాల హాస్టల్ లో జరుగుతున్న అక్రమ సంబంధం(ఇల్లీగల్)వ్యవహారం వల్ల అటు బాలికలకు,ఇటు విద్యార్థులందరికి తీవ్ర నష్టం జరుగుతుందని అగ్రహించారు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు.హాస్టల్ లో జరిగింది ఎక్కడ బయట పెడతారేమోనని భయంతో పిఈటి ని తొలగించడమే కాకుండా విద్యార్థులను పరీక్షలలో మార్కులు తక్కువ వేయడంతో పాటు పాఠశాల నుండి సస్పెండ్ చేస్తామని బెదిరింపులకు పాల్పడినందుకు గాను విద్యార్థులు నిరసనకు దిగారు.ఈ విషయాన్ని బాలికలు మీడియాకు ద్వారా బయటపెట్టడంతో విద్యార్థి సంఘాలు ధర్నాకు దిగడంతో వార్డెన్ పై, రిసెప్షన్ వాళ్ళను తొలగించాలాంటూ డిమాండ్ చేస్తూ పేరెంట్స్,విద్యార్థి సంఘాలు ఎబివీపీ.ఏఐఎస్ఎఫ్.యూనియన్,విద్యార్థుల తరపున న్యాయం చేయాలంటూ ధర్నా చేయడంతో మండల విద్యా శాఖ అధికారి ఇంచార్జి శంకర్ రాథోడ్ పాఠశాలను తనిఖీ చేసి,విద్యార్థులతో మాట్లాడి జరిగింది తెలుసుకున్నారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ,,, విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం హాస్టల్ వార్డెన్ అయిన రామకృష్ణ (19)సంవత్సరాలు గల యువకుడు పాఠశాల సంబంధించిన బాలికలను,అలాగే హాస్టల్లో పిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు విద్యార్థినీలను విద్యార్థులను ఇక్కడ జరిగింది బయట చెప్తే మిమ్మల్ని ప్రిన్సిపాల్ వాళ్లతో మాట్లాడి సస్పెండ్ చేస్తానని హెచ్చరించారని,అందుకుగాను హాస్టల్ వార్డెన్స్(మగ రామకృష్ణ,మహిళను) సస్పెండ్ చేసి, బయటకు పంపించాలని పాఠశాల యాజమాన్యాన్ని ఆదేశించారు.లేకుంటే పాఠశాల రద్దు గురించి జిల్లా విద్యాశాఖ అధికారికి,సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్తారని ఎంఈఓ హెచ్చరించారు.దీంతో స్పందించిన యాజమాన్యం హాస్టల్ వార్డెన్ ఇద్దరిని తొలగించినట్లు విద్యార్థి సంఘాలకు,మీడియాకు తెలిపారు.మరోసారి పాఠశాలలో గాని,హాస్టల్లో గాని ఇలాంటి సంఘటనలు జరగకుండా యాజమాన్యాలు చూసుకోవాలనని మండల విద్యాశాఖ అధికారి(ఇంచార్జి) శంకర్ రాథోడ్ సూచించారు.

## స్పందించిన ఏబీవిపి,ఏఐఎస్ఎఫ్. సంఘాలు.

మేధా పాఠశాల హాస్టల్లో జరుగుతున్న వాటిపై విద్యార్థినిలు చేసిన నిరసనపై షాద్ నగర్ ఏబీవీపీ,ఏఐఎస్ఎఫ్.నాయకులు స్పందించి, విద్యార్థుల తరపున న్యాయపోరాటం చేశారు.ఇందులో భాగంగా పాఠశాల ముందు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాలు మాట్లాడుతూ,,, మైనర్ యువకుడ్ని హాస్టల్లో ఎలా చేర్చుకుంటారని, అమ్మాయిలపై అసభ్యంగా ప్రవర్తించడం తీవ్ర నేరమైన చర్యని మండిపడ్డారు. యాజమాన్యం తక్షణమే స్పందించి, హాస్టల్లో పనిచేస్తున్న యువకుడు రామకృష్ణ,మహిళను వెంటనే తొలగించి, విద్యార్థినిలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## మీడియాకు,విద్యార్థి సంఘాలకు కృతజ్ఞతలు.!

తమకు జరిగిన అన్యాయాన్ని,హాస్టల్లో పాఠశాలలో జరుగుతున్న మోసాన్ని మాతో కలిసి బయటికి తీసి, వారిని సస్పెండ్ చేయడానికి కారణమైన సహకరించిన మీడియాకు,విద్యార్థి సంఘాల నాయకులకు పాఠశాల విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల తరపున న్యాయం కావాలంటూ నిరసన ధర్నాకు దిగిన వారిలో ఏబీవీపీ.రాష్ట్ర నాయకులు పుట్నాల సాయికుమార్,ఎస్ఎఫ్ఐ.నాయకులు పవన్ కుమార్, ఏఐఎస్ఎఫ్.డివిజన్ కార్యదర్శి ఆకాష్ నాయక్,సభ్యులు పాల్గొన్నారు...

# రేవంత్ రెడ్డి కనీసం రాజ్యాంగం ఎప్పుడైనా చదివారా

**-ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్క్రిప్ట్ ఇచ్చి మాట్లాడిస్తున్నారు**
**-హైడ్రా తో డ్రామాలు ఆడుతున్నారు. ప్రజలే కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెబుతారు**
**-దర్జాగా రోడ్ల పై తిరుగుతున్న గాంధిని ఎందుకు అరెస్టు చేయలేదు**
**-మీడియా సమావేశం నిర్వహించిన బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**



అక్షరవిజేత రాజేంద్రనగర్ రేవంత్ రెడ్డి కనీసం రాజ్యంగం ఎప్పుడైనా చదివారా అని బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని
అన్నారు.రాజ్యాంగం రక్షించబడాలని కాంగ్రేస్ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని చేత పట్టు కొని పార్లమెంట్ తో సహా ప్రతి చోట ప్రచారాన్ని కొనసాగితుంటే
తెలంగాణ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడుగు అడుగునా తూట్లు పొడుస్తున్నాడనానికి ఈ గృహ నిర్బంధం కారణమని ప్రవీణ్ కుమార్ విమర్శలు గుప్పించారు. ఉదయం 8 గంటలకు నన్ను గృహ నిర్బంధం చేసారు. నన్ను కలవడానికి వచ్చే నాయకులను రానివ్వకుండా అడ్డుకున్నారు. అరెస్ట్ చేసారు. మా ప్రాథమిక హక్కును కాల రాస్తున్నారని రాజ్యాంగ బద్ద పాలన ఎక్కడ ఉంది? ఆయన అన్నారు. కనీసం రాజ్యంగం ఎప్పుడైనా చదివారా? అంటూ ముఖ్యమంత్రి ని నిలదీశారు.కుకట్ పల్లి నుండి కొండాపూర్ వరకు ఎమ్మెల్యే అరికే పూడి గాంధీ తన వెంట గుండాలను తీసుకొని వచ్చి శాసన సభ్యుడైన పాడి కౌశిక్ రెడ్డిని చంపడానికి చూస్తే పోలీసులు ఏమి చేసారు?
అత్యంత సెక్యూరిటీ కలిగిన గేటెడ్ కమ్యూనిటీ లోని చొచ్చుకొని వచ్చి కౌశిక్ రెడ్డి పై దాడి చేసారా అని ప్రశ్నించారు.
మీ మంత్రులు, ఎమ్మెల్యేలు గుండా ఇజం చేస్తున్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్క్రిప్ట్ ఇచ్చి మాట్లాడిస్తున్నారని అన్నారు.
తెలంగాణ లోని హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను పెంచింది ఎవరు? తగ్గిస్తుంది ఎవరో ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు.
బాధితుడైన కౌశిక్ రెడ్డిని గృహ నిర్బంధ చేసారు. నిందితుడైన అరికే పూడి గాంధీ ని పోలీసులు రెడ్ కార్పెట్ వేసి పోలీస్ స్టేషన్ లో కూర్చోబెట్టారు.గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లో అరికే పూడి గాంధీ పై హత్య యత్నం చేస్తే ఇప్పటి వరకు పోలీసులు ఎందుకు అరెస్ట్ చేయలేదని అన్నారు.
గృహ నిర్బంధంలో ఉన్న మమ్మల్ని కలవడానికి వస్తున్న కార్యకర్తలను అడ్డుకొని వారి ప్రాధమిక హక్కును కాల రాస్తున్నారు.

దాడికి యత్నించిన ఎమ్మెల్యే అరుకే పూడి గాంధీ ని నార్సింగీ పోలీస్ స్టేషన్ కు తరలించి నోటీసులు ఇచ్చి వదిలేశారు. అని అన్నారు.
ఓ శాసన సభ్యుడైనా పాడి కౌశిక్ రెడ్డి పై హత్య యత్నం సెక్షన్ కింద కేసు నమోదు చేస్తే ఇప్పటి వరకు అరెస్ట్ చేయలేదని
అన్నారు.దర్జాగా రోడ్ల పై తిరుగుతున్న గాంధిని ఎందు అరెస్ట్ చేయడం లేదో డీజీపీ చెప్పాలని అన్నారు.
కాంగ్రెస్ నాయకులు తెలంగాణ లో చేస్తున్న గుండా గిరికి భయపడమని అన్నారు.

మీ మంత్రులకు ఎమ్మెల్యే లకు విలువ లేదు. పాడి కౌశిక్ రెడ్డి కి టిక్కెట్ ఇచ్చింది ఎవరు? మీ కాంగ్రెస్ పార్టీ కాదా? అన్నారు.
కుక్కిన పేను లాగా ఉన్న దానం నాగేందర్ ఇప్పుడు పెట్రేగిపోతున్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వారిని పెంచి పోషిస్తున్నారు.
అసెంబ్లీ సాక్షి మహిళలను కించ పరిచే విధంగా మాట్లాడిన మాటలు అందరూ చూస్తున్నారు.హైడ్రా తో డ్రామాలు ఆడుతున్నారు. ప్రజలే కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెబుతారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.

## టిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. అరికెపూడి గాంధీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై దాడి చేయడానికి నిరసిస్తూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. దీంతో బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ నాయకులను పోలీసులు తెల్లవారుజామునుండే అరెస్ట్ చేసి స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా మండల మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ కండువా కప్పుకున్న అరికెపూడి గాంధీ గుండాల వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వెంటనే అరికెపూడి గాంధీ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షానికి ఇవ్వాల్సిన ప్రజాపతుల కమిటీ చైర్మన్ ను కాంగ్రెస్ లో చేరిన అభ్యర్థికి ఇవ్వడం ఏంటని వారు ప్రశ్నించారు. పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ బీఆర్ఎస్ నాయకులు వయసెం వ
వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్ ,సురేష్ గౌడ్ మాణిక్ రెడ్డి కోణం అంజయ్య వెంకటరెడ్డి , బాయికాడి రాములు వుతులూరు శంకర్ గౌడ్ రజినీకాంత్ కిషన్ కోఆప్షన్ మెంబర్ యాకుబ్ సీనియర్ నాయకులు నీల కంటి విట్టల్ తదితరులు ఉన్నారు.

## జర్నలిస్ట్ మెరుగు శ్రీనివాస్ ను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ సీతక్క

**అక్షర విజేత నర్సంపేట/** ఉద్యమకారుడు జర్నలిస్ట్ మెరుగు శ్రీనివాస్ ఇటీవల గుండెపోటుతో హనుమకొండ రోహిణి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న తరుణంలో విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారిని పరామర్శించి ధైర్యాన్ని ఇచ్చారు నాడు ఉద్యమంలో పనిచేసిన మెరుగు శ్రీనివాస్ వారి ప్రేమ వివాహమును సీతక్క కుంజ రామన్న వారి చేతుల మీదుగా వివాహం చేసినారు నేడు మంత్రిగా ఉన్న వారి సోదరుడిని మరచిపోకుండా అదే ఆప్యాయంగా అండగా ఉన్నారు వైద్యులను మెరుగైన వైద్యం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య కొత్తగూడ, సుంకరబోయిన మొగిలి కొత్తగూడ బ్లాక్ అద్యక్షులు, జాడి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగారం, సువర్ణపాక సరోజన ఎక్స్ ఎంపీపీ గంగారం, ఈసం రమా సురేష్ ఎక్స్ జెడ్పీటిసి గంగారం, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మ బిక్షం గారి భవన్లో జరిగిన పట్టణ కార్యవర్గ దంతాల రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరై మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలని హిందూ ముస్లిం మధ్య జరిగిన పోరాటంగా చరిత్రను బిజెపి వక్రీకరించే ప్రయత్నం చేస్తుందని తెలంగాణలో నైజాం కు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటంలో రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ముగ్దుం మొహిద్దిన్, కామ్రేడ్ ధర్మ బిక్షం పిలుపుతో ప్రజలంతా నిజాం వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. దొరలు, భూస్వాముల లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది అని అన్నారు. నాడు నైజాం తోత్తులుగా ఉన్నవాళ్లే నేడు బిజెపి ముసుగులో మతం రంగు పులిమితే చరిత్ర క్షమించదని హెచ్చరించారు. సెప్టెంబర్ 17న ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈనెల 11 నుండి 17 వరకు సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వారోత్సవాల సందర్భంగా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 11 నుండి మేళ్లచెరువు మండలం చింతలపాలెం నుండి ప్రారంభమై హుజూర్నగర్ నియోజకవర్గంలో మండలాలన్నీ సిపిఐ అమరవీరుల మార్గ స్తూపాలను నివాళులర్పిస్తూ 12 న తుంగతుర్తి, తిరుమలగిరి మండలాలలో అమరవీరు స్థూపాలకు నివాళులర్పిస్తూ 13న సూర్యాపేటలో కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షం విగ్రహం దగ్గర సభ ఏర్పాటు చేసి ముగిస్తామని తెలిపారు. పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.రాష్ట్ర నాయకులు అనంతుల మల్లేశ్వరి పట్టణ కార్యదర్శి వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు చామల అశోక్ కుమార్, రేగటి లింగయ్య, నిమ్మల ప్రభాకర్, దీకొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీల మధ్య మాటల యుద్ధం జరుగుతున్న నేపద్యంలో గురువారం కౌశిక్ రెడ్డి ఇంటికి గాంధీ వెళ్ళడం, పార్టీ శ్రేణుల మధ్య తోపులాట, ఘర్షణ వాతావరణంతో పాటు సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు అరెస్ట్, ఎమ్మెల్యేల అరెస్ట్ లకు నిరసనగా హైదరాబాద్ వెళ్ళేందుకు గులాబీ శ్రేణులు సిద్ధమవుతున్నారనే సమాచారంపై ఎస్ఐ పెరిక రవిందర్ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది మురళీధర్ రెడ్డి, ప్రవీణ్ గురువారం రాత్రి మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్, అనంతారం పిఏసిఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, నాయకులు యల్లంల జగన్, మీసాల లింగయ్య, ఒగ్గు గోపి, మామిడి సతీష్ లను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై, ఆయన ఇంటిపై దాడి చేసి దౌర్జన్యం చేయడంపై, హరీష్ రావు, ఎమ్మెల్యేల అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు.

## నీటీ సంపులో పడి బాలుడు మృతి



**అక్షర విజేత : పెద్ద వంగర, మహబూబాబాద్ ప్రతినిధి** మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. తన్నీరు వేణు, రమ లకు ఇద్దరూ కుమారులు సంతానం. పెద్ద కుమారుడు బడికి వెళ్ళగా చిన్న కుమారుడు మన్విత్ ఇంటి ముందు వాడుకుంటూ ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి మృతి చెందాడు. కళ్ళముందే ఆడుకుంటున్న తన కన్న కొడుకు క్షణాల వ్యవధిలో నీటి సంపులో పడి చనిపోవడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. తండ్రి తన్నీరు వేణు ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ విజయ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## పోలీసుల హెచ్చరిక గణేష్ నిమర్జనంపై అనుమతి లేని ప్రాంతాలు....




**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండ గణేష్ నిమజ్జనానికి సంబంధించి పోలీసులు పలు కీలక ప్రకటనలు చేశారు. కొండమల్లేపల్లి మండలపరిధిలోని పెండ్లిపాకల చెరువు, పీఏ పల్లి మండల పరిధిలోని అక్కంపల్లి రిజర్వాయర్, కాలువ, పుట్టంగండి, కాలువలో నిమజ్జనానికి అనుమతి లేదని శుక్రవారం కొండమల్లేపల్లి పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రాంతాల్లో గణేష్ నిమజ్జనానికి అజ్మాపురం పుష్కర ఘాట్, గణపురం బ్రిడ్జి వద్ద ఏర్పాట్లు చేసినట్టు పేర్కొన్నారు.

## పీడిఎస్ బియ్యం పట్టివేత



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని ఆరవ పోలీస్ స్టేషన్ పరిధిలోని నిజాం కాలని-అర్సపల్లి వద్ద అక్రమంగా పీడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్న ఒక టాటా బొలేరో ట్రాలీని శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్సై వెంకట్రావు తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు నిజామాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీస్ సిబ్బంది 6వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని నిజాం కాలనీ-అర్సపల్లి మధ్య ఒక టాటా బొలెరో ట్రాలీ ఆటో నెంబర్ **AP 02 X 5752** గల దానిని పట్టుకుని చెక్ చేయగా, అందులో 75 ప్లాస్టిక్ సంచులలో సుమారు 44 క్వింటాల్ ల పీడిఎస్ బియ్యం విలువ సుమారు 71వేల 200 రూపాయలు గల వాటిని పట్టుకుని అట్టి వాహనం డ్రైవర్ అజయ్ గోదేకర్ ను విచారించగ అతను, హజి నిజామాబాదు అను ఇద్దరు కలిసి ఇట్టి పీడిఎస్ బియ్యం వ్యాపారం చేస్తున్నందున మహారాష్ట్ర కు పీడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలించి అక్కడ ఎక్కువ డబ్బులకు అమ్ముతుంటామని, అలాగే శుక్రవారం కూడా సదరు వ్యక్తి పీడిఎస్ బియ్యాన్ని తన వాహనంలో మహారాష్ట్రకు తరలిస్తుండగా టాస్క్ ఫోర్స్ పోలీస్ వారు పట్టుకుని అట్టి వాహనాన్ని, పీడిఎస్ బియ్యాన్ని నిందితుడితో సహా 6వ పట్టణ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారని తెలిపారు.

## హత్నూర మండలం నస్తీపూర్ హనుమాన్ మందిర్ గణపతి వద్ద అన్నదాన కార్యక్రమం

**-దేవుని ప్రసాదదాని భక్తులందరూ స్వీకరించాలని అన్నదాతలు కోరారు**



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని నస్తీపూర్ గ్రామంలో హనుమాన్ మందిర్ గణపతి వద్ద గ్రామానికి చెందిన తోట ప్రవీణ్ మాజీ ఉప సర్పంచ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, మహిళలు చిన్న పెద్ద అందరు పాల్గొని దేవుని ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తోట రఘు, వరిగుంతం లక్ష్మణ్, గణేష్ ముదిరాజ్, శ్రీధర్, యాదగిరి, సురేష్, నవీన్, గ్రామ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జీ, మాధవరెడ్డి లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేత

అక్షర విజేత, తాండూరు తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన ఉప్పరి వెంకటమ్మకు 45,000 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. బషీరాబాద్ మండలం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జి, మాధవరెడ్డి, మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ పథకాన్ని స్వాధీనం చేసుకోలేక ఇబ్బందులు పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా ప్రతినిధులు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఆదేశాల మేరకు తాండూర్ నియోజకవర్గంలోని అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ సీఎంఆర్ పథకం ఒకవరం లాంటిది అన్నారు.ఈ పథకాన్ని అర్హులైన పేదలు స్వాధిని యోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంలో లబ్ధిదారు వడ్డే వెంకటమ్మ మాట్లాడుతూ మాలాంటి నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిధులు మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్



రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ మాధవరెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు

## గవర్నమెంట్ ఆయుర్వేద ఆసుపత్రిని ప్రారంభం

**-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి : మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి పక్కన ఆయుర్వేద చికిత్స ఆసుపత్రిని పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఈ ఆయుర్వేద ఆసుపత్రి ప్రజలు వినియోగించుకోవాల్సిందిగా సూచించారు ప్రజలకు అవసరమైన అన్ని రకాల మందులను గవర్నమెంట్ నుండి సరైన సమయంలో అందించేలా ఏర్పాటు చేస్తామని ప్రజలు ఎలాంటి ఇబ్బంది పడవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలి

**- భూపాలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ పార్టీ వేడుకలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో కష్టపడి క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఫ్రెషర్స్ డే పార్టీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు వారి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనందిస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టారని ఎమ్మెల్యే తెలిపారు. కళాశాలలో విద్యార్థులకు సరైన టాయిలెట్లు లేవని పలువురు విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, స్పందించిన ఎమ్మెల్యే కళాశాలలో నెలకొన్న అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసుకుని రావాలని కళాశాల ప్రిన్సిపాల్ ను కోరారు. అనంతరం ఎమ్మెల్యేకు కళాశాల సిబ్బంది, విద్యార్థులు శాలువా కప్పి ఘన సన్మానం చేశారు.

## మానవత్వం చూపుదాం వరద బాధితులకు అండగా ఉందాం ఎమ్మెల్యే వెంకటరాజు

గోపాలపురం మండలం అక్షర విజేత, మానవత్వం చూపుదాం వరద బాధితులకు అండగా నిరుద్దాం అంటున్న గోపాలపురం నియోజకవర్గం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. ఉన్న సాటి మనుషులకు ఆపన్న హస్తం అందించడమే మానవత్వానికి నిదర్శనం అనే ఎమ్మెల్యే మద్దిపాడు వెంకటరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని గుడ్డిగూడెం గ్రామానికి చెందిన శ్రీలక్ష్మి ఇండస్ట్రియల్ అధినేత అభిమన్య రాజు లక్ష రూపాయలు చెక్కును ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి మాట్లాడుతూ విజయవాడ ప్రాంతంలో అపార నష్టం వాటిలిందని, పార్టీ శ్రేణులు, కూటమి ప్రజాప్రతినిధులు , అపర్ణ హస్తం అందించడానికి ముందుకు రావడం అభినందిస్తున్నామని, అన్నారు. వరద బాధితులు అండగా గోపాలపురం నియోజకవర్గం ప్రజలు అందిస్తున్న సహాయ సహకారాలు మరువలేని అని, వరద బాధితులకు సహాయం సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే మద్దిపాడు వెంకటరాజు పాదాభిమానం, అభినందనలు తెలియజేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు విజయవాడ ప్రజలు అతలాపతులమైపోయారని, వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.



# పోలీసులను అడ్డుపెట్టుకొని దుర్మార్గంగా ప్రవర్తిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.!

**-రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అపాహస్యం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్ .!**

**-ఫిరాయింపులు ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు!!**

**-తాజా మాజీ శివ్వంపేట జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త!!!**



అక్షర విజేత శివంపేట. రాష్ట్రంలో పోలీసులను అడ్డం పెట్టుకొని దుర్మార్గంగా ప్రవర్తిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి తన పద్ధతి మార్చుకోవాలని, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడి చేసిన అరికెపూడి గాంధీ వెంటనే అరెస్టు చేయని పక్షంలో రాష్ట్రాన్ని దిగ్బంధం చేస్తామని తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్త మండల పార్టీ ప్రెసిడెంట్ రమణ గౌడ్,ఆగ్రహం వ్యక్తం చేశారు.
. గుండాలతో దాడి చేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని వదిలిపెట్టి మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై అక్రమ కేసు నమోదు చేయడం సిగ్గుచేటని నిలదీశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఫిరాయింపులు ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఎద్దేవా చేశారు. న్యాయబద్ధంగా నామినేషన్ వేసిన మాజీ మంత్రి హరీష్ రావుకు పిఎసి చైర్మన్ పదవి దక్కాల్సి ఉండగా, కాంగ్రెస్ లో చేరిన అరికెపూడి గాంధీకి ఇవ్వడం దురదృష్టకరమని విమర్శించారు. రాష్ట్రంలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ నేతలను వదిలి పెట్టమని, ఉద్యమనేత, తొలి సిఎం కేసీఆర్ కుటుంబం లక్ష్యంగా విమర్శలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి తన మోసపూరిత విధానాలు మానుకోవాలని సూచించారు. రాష్ట్రాన్ని సాధించిన నేతగా కెసిఆర్ కు ఉద్యమాలు కొత్త కాదని, మరింత రెట్టించిన ఉత్సాహంతో రాష్ట్ర ప్రజలను సంఘటితం చేస్తూ కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని వివరించారు. , మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, లక్ష్మీ నరసయ్యకొండల్ ,దశరథ ,వజ్జ హరి ,సాయి , సందీప్,అజయ్ ,తదితరులు పాల్గొన్నారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com